nipuna
Every Wednesday Free Supplement
05.
29 మే 2024
పేజీలు 8

## చంద్రయాన్-3కి పురస్కారం

చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతం చేసిన ఇస్రో సైంటిస్టుల బృందానికి ప్రతిష్ఠాత్మక జాన్ ఎల్ జాక్ స్విగర్ట్ జూనియర్ పురస్కారం లభించింది. అమెరికాలో కొలరాడోకు చెందిన ఎన్జీవో సంస్థ 'స్పేస్ ఫౌండేషన్' ఏటా అందజేస్తున్న ఈ పురస్కారం అంతరిక్ష పరిశోధనలో అత్యంత ప్రముఖమైనది. కొలరాడోలో ఏప్రిల్ 9న నిర్వహించిన 'స్పేస్ సింపోజియం' కార్యక్రమంలో ఈ అవార్డును భారత కాన్సుల్ జనరల్ డీసీ మంజునాథ్ అందుకున్నారు. అమెరికా వ్యోమగామి జాన్ ఎల్ జాక్ స్విగర్ట్ జూనియర్ జ్ఞాపకార్థం ఈ అవార్డును అందజేస్తున్నారు.

# ఆకాశమే నీ హద్దు 'రా'



అవసరాల వేంకట సాయి ఈశ్వర్

సంఘంలో గుర్తింపు, గౌరవం, మంచి వేతనం, పని వాతావరణం ఉన్న కొలువులపైనే నేటి యువత ఆసక్తి చూపిస్తున్నారు. అలాంటి ఆశయాలకు స్థానం కలిపిస్తుంది భారత వాయుదళం. పదో తరగతి నుంచి పీజీ వరకు వివిధ అర్హతలతో ఎన్నో రకాల ఉద్యోగాలు వాయుసేనలో ఉన్నాయి. ప్రతి ఆరునెలలకు ఒకసారి ప్రకటనలు వెలువడుతున్నాయి. ప్రతిభ.. పట్టుదల.. క్రమశిక్షణ ఉంటే చాలు వాయుదళంలో కొలువు సాధించవచ్చు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగంలో చేరవచ్చు. అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే యుద్ధ విమానాలు నడిపే అర్హతను పొందవచ్చు. వాయుసేనలో విమానాలు, హెలికాప్టర్లు నడపడానికి పైలట్లు వాటి నిర్వహణ, మరమ్మతులకు టెక్నికల్, గ్రౌండ్ డ్యూటీ సిబ్బంది దేశ రక్షణకు ఎయిర్‌మెన్‌లు ఇలా వివిధ ఉద్యోగాలు ఉన్నాయి.



### ఎయిర్ మెన్

- గ్రూప్-ఎక్స్, గ్రూప్-వై అని రెండు ట్రేడ్‌లు ఉంటాయి. వీటిలో గ్రూప్-వై లో మ్యుజీషియన్, మెడికల్ అసిస్టెంట్, ఇతర ట్రేడులు ఉంటాయి.
- గ్రూప్-ఎక్స్ లో ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్, ఇతర ట్రేడ్‌లు ఉంటాయి. ఈ పోస్టులకు పరీక్షలో చూపించే ప్రతిభ, ఫిజికల్, మెడికల్ టెస్టులతో అపాయింట్ చేస్తారు.

### గ్రూప్-వై

- మ్యుజీషియన్ – ఈ ట్రేడ్ ఉద్యోగాలకు పదో తరగతితో పోటీ పడవచ్చు. ఏదైనా సంగీత ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ప్రావీణ్యం ఉండాలి.

### మెడికల్ అసిస్టెంట్

ఇంటర్ బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ సబ్జెక్టులతో కనీసం 50 శాతం మార్కులతో మెరిట్ సాధించిన వారు ఈ పోస్టులకు అర్హులు. ఇంగ్లిష్‌లో 50 శాతం మార్కులు రావాలి.

### గ్రూప్-ఎక్స్

టెక్నికల్ – ఈ విభాగంలో పోస్టులకు మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్‌లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలి.

## ఐఏఎఫ్ ఆఫీసర్స్‌కు శిక్షణ ఉంటుంది ఇలా...

#### తొలిరోజు

- క్యాడెట్స్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ చేరుకోగానే 'రిపోర్టింగ్ ఫర్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ' అనే బ్యానర్‌తో వారికి స్వాగతం పలుకుతారు. వారి పేర్లను హాజరులో సరిచూసుకొని, ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించి నాలుగు కమాండెంట్స్ ప్రత్యేక బృందాలైన ఎక్వినో (నీలం), బ్రార్ (ఎరుపు), క్వాట్రె (ఆకుపచ్చ), ఛిత్నీస్ (పసుపు)కు వారిని కేటాయిస్తారు. తర్వాత వారిని ఫ్లైట్స్ క్యాడెట్ మెస్‌కు చేర్చి అక్కడ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ నిబంధనలను వివరించి, వారివద్దనున్న ఫోన్లు, కెమెరాలు, తినుబండారాలను తీసుకుంటారు. ట్రైనింగ్ ముగిసే వరకు వారి కుటుంబసభ్యులకు, శ్రేయోభిలాషులకు ఉత్తరాల ద్వారా మాత్రమే కమ్యూనికేట్ చేసుకోవాలి.

#### రెండో రోజు

- మొదటి వారానికి సంబంధించిన నిబంధనలు, కార్యక్రమాల వివరాలను తెలపడంతో పాటు ఇతర అంశాలను, ఫార్మాలిటీస్‌ను, కిట్ బీమా, టైలర్ ఫిట్టింగ్స్, క్షుర క్రతువులు, వైద్య పరీక్షలు వంటివి పూర్తి చేయిస్తారు.

#### రెండో వారం

**స్టేజ్ 0**

ప్రీ-ఫ్లయిట్ ట్రెయినింగ్ – నాన్ ఎన్డీఏ అభ్యర్థులకు మాత్రమే ఈ ట్రెయినింగ్ ఇస్తారు. ఆరు నెలలు కాల వ్యవధిలో సామాన్య పౌరుడి జీవితం నుంచి బాధ్యతాయుత మిలిటరీ శిక్షణతో బేసిక్ మిలిటరీ ట్రెయినింగ్‌తో సిద్ధం చేస్తారు.

**స్టేజ్ 1**

ఆరు నెలల కాలవ్యవధితో కూడిన శిక్షణలో పిలాటస్ పి-7 వంటి బేసిక్ ట్రైనర్ ఫ్లయిట్స్ మొదలుకొని వివిధ విమానాలతో ఫ్లయిట్ ట్రైనింగ్ శిక్షణ పూర్తిచేసుకుంటారు. ప్రాక్టికల్ శిక్షణే కాకుండా గ్రౌండ్ సబ్జెక్ట్‌లను, ఫ్లయింగ్ స్కిల్స్‌కు ఉపయోగపడే విద్యనూ బోధిస్తారు.

**స్టేజ్ 2**

ఈ స్టేజ్‌లో మరో ఆరునెలల శిక్షణ అనంతరం క్యాడెట్స్ ఏ విధంగా పురోగతి సాధించారా? లేదా? వారికి కేటాయించిన విధులకు సంబంధించిన వివిధ ఎయిర్‌క్రాఫ్ట్స్‌ను సమర్థవంతంగా హ్యాండిల్ చేయగలుగుతున్నారా ? లేదా ? క్లిష్టపరిస్థితులను, అవరోధాలను అధిగమించడంలో వారి సామర్థ్యాన్ని పరీక్షిస్తారు.

**స్టేజ్ 3**

ఈ చివరి స్టేజ్‌లో అత్యంత శకిమంతమైన ఆయుధాలను రవాణా చేసే BAE Hawk Aircraft ను హ్యాండిల్ చేయడాన్ని బోధిస్తారు.

## ఇలా చేరవచ్చు...

### ఇంటర్మీడియట్ (10+2) అర్హతతో



#### ఎన్డీఏ - నేవల్ డిఫెన్స్ అకాడమీ/ నేవల్ అకాడమీ

- ఇంటర్మీడియట్ విద్యార్హతతోనే ఎన్డీఏలో చేరే అవకాశాన్ని యూపీఎస్సీ (ఎన్డీఏ/ఎన్ఏ) పరీక్ష ద్వారా కలిగిస్తుంది.
- మూడేళ్ల కఠిన శిక్షణ అనంతరం నేరుగా ఫ్లయింగ్ ట్రైనింగ్ మొదటి స్టేజ్‌కు అర్హత సాధిస్తారు.
- మ్యాథ్స్, ఫిజిక్స్‌తో ఇంటర్ పూర్తి చేసినవారు, చివరి సంవత్సరం చదువుతున్నవారు కూడా అర్హులే.
- ఏటా రెండుసార్లు ప్రకటన విడుదలవుతుంది. ప్రతి విడతలో 90కు పైగా అవకాశాలు ఉంటాయి.
- ఎంపికైనవారికి ఎన్డీఏ పుణెలో శిక్షణ ఇస్తారు. వీరు శిక్షణతో పాటు బీటెక్‌ను అభ్యసిస్తారు.
- కోర్సు పూర్తిచేసుకున్నవారికి డిగ్రీలను అందించిన తర్వాత ఎయిర్‌ఫోర్స్ కేంద్రాల్లో పైలట్ శిక్షణ ఇస్తారు.
- ఇందులో ఉత్తీర్ణత, ప్రతిభ కనబరచిన వారికి ఫ్లయింగ్ ఆఫీసర్ హోదా ఇస్తారు.

ప్రవేశం పద్ధతి =>

- నిర్వహణ – యూపీఎస్సీ
- బ్రాంచీలు – ఫ్లయింగ్, ఏయిరోనాటికల్ ఇంజినీరింగ్ (ఎలక్ట్రానిక్స్), అడ్మినిస్ట్రేషన్, లాజిస్టిక్స్
- నోటిఫికేషన్ – మే నుంచి డిసెంబర్ మధ్య విడుదల చేస్తారు
- ట్రైనింగ్ – NDA KHADAKWASLA లోని ఎన్డీఏ 3 ఏళ్లు, ఐఏఎఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో 1 సంవత్సరం.
- కాల వ్యవధి – 4 సంవత్సరాలు

### గ్రాడ్యుయేట్/ఇంజినీర్ల కోసం

#### కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ) -

- కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ పేరుతో యూపీఎస్సీ ఈ పరీక్షను నిర్వహిస్తుంది. ప్రకటనలు ఏడాదికి రెండుసార్లు (జూన్, అక్టోబర్) విడుదలవుతాయి.
- ఎయిర్‌ఫోర్స్ ఫ్లయింగ్ బ్రాంచ్ ఉద్యోగాలను ఈ పరీక్షతో పొందవచ్చు. ఇంటర్ మ్యాథ్స్, ఫిజిక్స్ చదువుకున్న గ్రాడ్యుయేట్లు వీటికి అర్హులు. వయస్సు 20-24 ఉండాలి. అర్హతలను అనుసరించి, వైద్యపరీక్షల అనంతరం నియామకాలు చేపడతారు.

#### ఏఎఫ్ క్యాట్ (AFCAT)

- ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్‌తో(AFCAT) ఫ్లయింగ్ బ్రాంచి అవకాశాలు పొందవచ్చు.
- ఎస్ఎస్‌సీ ఎంట్రీ, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ అనే రెండు విభాగాల్లో పైలట్ కావచ్చు.
- ఈ పరీక్షకు సంబంధించి ప్రకటనలు ఏడాదికి రెండుసార్లు జూన్, డిసెంబర్‌లో విడుదలవుతాయి.

#### ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ

- ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉన్నవారు ఫ్లయింగ్ బ్రాంచిలో అవకాశం పొందవచ్చు.
- పురుషులు మాత్రమే ఈ పోస్టులకు అర్హులు.
- ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ తప్పక చదివి ఉండాలి. ఏదైనా డిగ్రీ 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

#### ఎస్ఎస్‌సీ

- ఈ ఎంట్రీ ద్వారా ఎంపికైనవారు 14 ఏళ్ల తర్వాత విధుల నుంచి విరమించుకోవాలి.
- అవసరాలు, అభ్యర్థుల సమర్థత అనుసరించి వీరిని శాశ్వతంగా ఉద్యోగంలో ఉంచుతారు.
- మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏదైనా డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
- ఇంటర్‌లో(మ్యాథ్స్, ఫిజిక్స్) తప్పక 60 శాతం మార్కులు సాధించి ఉండాలి..